# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | కాకినాడ:—శనివారము, ౨౯ (29), జనవరి, ౧౯౨౧ (1921). | చందా సం॥ రు ౩.

సంచిక ౫. | | విడిసంచిక అ ౧.

## ఓమ్.

ఉత్సాహదాతా! సర్వేశ్వరా! నీవు మావిడయున్నట్లైన ప్రతిబోధములు. నిరాశ నిరుత్సాహములనెడు దళిగాడ్పులచే మా మానసములు ముకుళించుకొని మూర్ఛయగుచున్నవి. నీవు మఱికొంత కాలము ఉపేక్షవహించితివా మేము ప్రాణహీనులమై కొయ్యబారిపోవుదుము. ఉత్సాహాగ్ని నలుదెసలను ప్రజ్వలింప జేయుము. ఉత్సాహము ధారాళముగా వ్యాపించునట్లు చేయుము. ముడుచుకొన్న దేందములు తిరిగి యథాస్థితికి వచ్చునట్లు చేయుము. ప్రాణ సంచలనము మరల పొడసూపునట్లు చేయుము. పోవుచున్న ప్రాణిని ఉజ్జీవింపజేయుగల శక్తి నీకు తప్ప మఱి యెవ్వరికి గలదు? దయానిధీ! వేడిమిని అనుగ్రహింపుము. రక్షింపుము.

---

తత్త్వవిచారణ పూర్ణముగా చేసినవానికి పరబ్రహ్మ మొక్కటే నిత్యముగను, శాశ్వతముగను, కనుపించును. అహంభావము నశింపక పరబ్రహ్మ స్వరూపము గనుపించదు. రాగద్వేషాదులను నశింపజేసినతరువాత, నేనను అభిప్రాయమే నశించును.

(రామకృష్ణ పరమహంస.)

---

ఈశ్వరుడు ప్రేమస్వరూపుడని గ్రహింపుము. సమస్తభూతములయందు ఏయాత్మగలదో ఆయాత్మయే తనయందును తనవెలుపలను వ్యాపించియున్నదని స్వానుభవముచే ఎవడు గ్రహింపగలుగుచున్నాడో వాడే ముక్తి చెందుచున్నాడు. వాడు జగత్తుతో సామరస్యము నొందుచున్నాడు. ఈశ్వరునిలో లీనమగుచున్నాడు. అట్టిమానవుని కెచటను పిరుస్థము లేదు. అంతయు ఈశ్వరలీలయే. ఈపరమతత్త్వము గ్రహింపుము. అహంకారమును స్వార్థమును విడుము. ఏప్రకారముగా ఈశ్వరుడు ఈసమస్త సృష్టిని నిర్మించి నడుపుచు దానిచే బంధింపబడక దానికి అతీతుడైయుండెడియున్నాడో, ఎట్లు నిస్సంగుడై సమస్త కార్యముల జేయుచున్నాడో, అదేప్రకారముగా ఎప్పుడు నీవు సమస్త కార్యముల నిర్వహించుచున్నావో అప్పుడు ఈశ్వరుని పొందుచున్నావు.

(విజ్ఞానవల్లరి. 3 పుష్పము.)

---

## భక్తుని చిత్రపటము.

---o---

ప్రేమోద్యాన వన మధ్యమున నందు భక్తుని చిత్రపటమిట్టిది యు. భక్తుడగుటకు బూర్వ మతి డహంకారియు, ధనాభిమానియు, స్వార్థపరుడును నైయుండెను. కాని భక్తి సమాగమమయిన తోడనె, యాతడు ప్రతిష్ఠితుడయ్యెను. అనన్తాతని సర్వస్వము పరులకై యుద్దేశింపబడెను. పూర్వ మతనికి దానమిచ్చుటకనేక వస్తువాహనములుండెను; కాని సకలమును దనకొఱకె యుపయోగించుకొను చుండెను; ఇతరులకిచ్చువాడు కాడు; ఇప్పుడున్నదో తనకై యేమియు నుంచుకొనక సకలమును బరులకై సమర్పించెను. ఇన్విధముగ భక్తి యుదయించిన, దానితో వినయమును, దీనత్వమును, దయయు, వచ్చును. ఈత్రిభావములును నమానలమున నొకటియె. భక్తుడు కేవలమాధారమయ్యెను; ఆధేయము లేదు. మనశ్శరీరము లుండినవి గాని, తన్మధ్యమునుండిన కర్త, యైశ్వర్యశాలియైన భూస్వామి, యిపుడక్కడ లేడు. ఆయాధారములో నీశ్వరుని దయ యవతీర్ణమయ్యెను. దయ యొక్క స్వనిర్మితమయినట్టి యీసృత్యము నలుదిక్కుల ధావితమగును. అహంకారము, ధనగర్వము, నిర్దయత్వము, నీమూడును భక్తికి శత్రువులు. అహంకారమును, ధనగర్వమును నుండిన నితరుల మీద నమానదృష్టి తగ్గిపోవును. అహంకారము క్షీణించిపోయినపుడు, స్వార్థపరతయు, పరులమీద నిర్దయయు, క్షీణించిపోవును. ఈసమదయము యొక్కయు మూలమందేది యున్నదో గ్రహించితివా? అహంకారము; తనమీద నాసక్తి; స్వార్థపరత్వము; అహంపరిత్యక్తమైనపుడు, ఈశ్వరుడ వతీర్ణుడయ్యెను. ఆయనతో జగద్వాసులగు జనులందరును నవతీర్ణులైరి. జలప్రవాహములో నహంభావము యొక్క రాజ్యమునకు విప్లవము ఘటిల్లించెను. ఆహంభావము నిర్వాసితమై యాధార మేర్పడగా, దన్మధ్యమున నీశ్వరుడు తన నిజ జగత్తుతో వచ్చి దిగెను; అన, భక్తుడు వినయుడు, దీనుడును, దయావంతుడును, నయ్యెనన్నమాట.

(కేశవ చంద్రసేను.)

---

# మహర్షి దేవేంద్రనాథ ఠాకూరు.

—:o:—

## దీక్షాదినము.

[ శ్రీ రవీంద్రనాథ ఠాకూరుగారి ప్రసంగములోని భాగము. ]

## II

నలువైపులనున్న జడసంస్కారములనుండి ఆయన ముక్తిని పొందకోరెను. ఆయనవద్ద ఆముక్తిదీక్షను స్వీకరించుటకయ్యే మనమీఆశ్రమమునకు వచ్చియుంటిమి. ఈశ్వరునితో మనకున్నటువంటి స్వాధీనవిముక్తమైన సంబంధము నిచ్చట తెలిసికొనెదము. ఆయనతో మనకున్న సంబంధమును ప్రతినిమిషమునందును అడ్డుపెట్టుచున్న సమస్త కాల్పనిక, కృత్రిమ వ్యవధానములనుండి ముక్తిని పొందెదము. కారాగారమునకు నలువైపులనున్న కమ్ములు బంగారపు కమ్ములైనను అది కారాగారమే, కాని దానిలో ముక్తిలేదు. ఇక్కడ యీఆశ్రమమును నందు సమస్త విధములైన కృత్రిమ బంధనములనుండి ముక్తి పొందవలయును. యీ ఆశ్రమమునందు ఆముక్తిదీక్ష స్వీకరించుటకే సిద్ధము కావలయును. ఆదీక్షనే మనకొరకై ఆయన యీ ఆశ్రమమునందు స్థాపించి వెళ్ళినారు.

ఆశ్రమ ప్రతిష్ఠాతయగు మహర్షి ఆశ్రమము యొక్క సత్యస్వరూపమును దర్శించుటకైయే ఆదీక్షాదినము నుత్సవముగా మార్చెను. మానవుడు తన జీవితమునం దేది మహత్తైనదో, యేది అమరమైనదో, అమృతస్వరూపమైనదో దానిని జీవితమునందు స్వీకరించెడి దినమే దీక్షాదినము. సంసార క్షేత్రమునందు మానవుడు జన్మించుటలో తన ప్రయత్నమేమియు లేదు. అచ్చటి ఆయోజనములు ముందుగానే తయారైయుండును. కాని మానవుడు తన నతిక్రమించి సంపూర్ణముగా సూర్యాలోకమునందును, నిఖిలాకాశమునందును, పుణ్యసమీరణమునందును, యీవిశాల విశ్వ బ్రహ్మాండాధిపతివద్ద దీక్ష స్వీకరించిన దినముననే, నేననంతకాలముయొక్క అమృతజీవనముగల మానవుడననియు, నాలోనే ఆబృహత్తైన విరాటస్వరూపుని యొక్కయు, భూమాయొక్కయు ప్రకాశము దేదీప్యమానముగా ప్రకాశించుచున్నదని తెలిసికొనిన దినముననే సమస్త మానవుల యుత్సవము. ఆవిధముగా ఆదీక్షా దినమునందు మహర్షి యీవిశ్వ బ్రహ్మాండమునందు ఆ యనంతస్వరూపునికి ప్రణామము లాచరించెను. తనలో అమృతజీవనము ననుభవించి, ఆజీవితము నర్ఘ్యరూపముగా నాయన కర్పించెను. ఆదినము యథార్థమైన ఉత్సవ దినమని తలచి ఆయన మనకొరకై దానముచేసి వెళ్ళెను. మహర్షియొక్క ఆదీక్షనాశ్రయించియే మన మిచ్చట యున్నాము. ఈ ఆశ్రమము ఆయన దీక్షయొక్క బహిరాకారము. ఎందుకనగా, యిచ్చట కర్మయందు దీక్ష, విద్యయందు దీక్ష, విద్యాదానమునందు దీక్ష. ఆ అమరజీవనము యొక్క దీక్ష, ఆపరమదీక్షయొక్క మంత్రము ఈఆశ్రమమునందు యుండి యున్నయది. ప్రతిదినకార్యకలాపములం దామాట మరచి యుంటిమేని నేడీయుత్సవము యొక్క ఆనందాలోకమునందు ఆశ్రమముయొక్క ఆ అమృత స్వరూపమును సుస్పష్టముగా తెలిసికొనుటకు సిద్ధముకమ్ము. నేడాసత్యమూర్తిని దర్శించుటకై ఉత్తిష్ఠత. జాగ్రత! నేడు వాయువునం దా దీక్షా మంత్రమును వినుడి :—

“ఈశావాస్యమిదంసర్వం యత్కిఞ్చజగత్యాంజగత్
తేనత్యక్తేన భుఞ్జీథా మాగృధః కస్యస్విద్ధనమ్.”

ఏ పరమ యిచ్ఛ మూలమున సమస్త జగత్తు విధృతమైయున్నయదో, నడచుచున్నయదో, యే పరమ యిచ్ఛ మూలమున సూర్యచంద్ర నక్షత్రాదులు నియమితములై యున్నయవో, ఆకాశము యొక్క అనంత ఆరతి దీపముల కెప్పుడును నిర్వాణముకాదో, ఆపరమ యిచ్ఛ ద్వారానే సమస్త విశ్వబ్రహ్మాండము ఆచ్ఛాదితమైయున్నట్లుగా తెలిసికొమ్ము. అన్నియు ఆయన యిచ్ఛయొక్క కంపనమునందే కంపితములగుచున్నయవి, ఆయనయొక్క ఆనంద విద్యుల్లాలోకమునందే ప్రకాశించుచున్నయవి. ఆయన త్యజించుటవలననే మన మనుభవించుచున్నాము. ఆయన త్యాగము చేయుటచేతనే జీవనస్రోతము నలువైపులకు ప్రవహించుచున్నయది. ఆయానంద నది శాఖాప్రశాఖలుగా చీలి ప్రవహించుచు అందరి హృదయములను సిక్తముచేయుచున్నయది. ప్రతి గృహమునందును భార్యాభర్తల పవిత్రమైన ప్రేమయందును, తల్లిదండ్రుల గభీరమైన స్నేహమునందును ప్రవహించెడి మాధుర్యధార కవసానము లేదు. లెక్కింప వీలులేనన్ని ధారలుగా ఆ జీవనము, ఆ యానందము, ఆప్రేమ ప్రవహించుచున్నయది—అనుభవించుము, ఆస్వాదించుము, ఆనందమునం దోలలాడుము.

ఆ॥ చ॥

———

# విషజ్వర చరిత్రము.

[ శిరిపి, ఆంజనేయులు – తెనుగుపండితుడు. ]

## ఉపోద్ఘాతము.

I

ఈవ్యాసరచనకు గారణభూతులు శ్రీ మద్రాంధ్రపత్త్రికా సంపాదకులు. వారు తమ సంవత్సరాది సంచికకొఱకేదే నొక వ్యాసము వ్రాసియిచ్చుటకై నన్ను గోరిరి. నేను కాళయుక్తి సంవత్సరాది సంచిక కని దీనిని వ్రాసితిని. డాక్టరు భోగరాజు సీతారామయ్య బి. ఏ., ఎమ్. బి., సి. ఎమ్., గారు దీని మాతృకను సాంతముగా బరిశీలించి 'భాష సంస్కరింప నావశ్యకములే' దనియు, 'తోచిన చోట్ల రెండుముక్కలు వ్రాసితి' ననియు ఉదారభావము (౨౦–౧౧–౧౯౧౮) న సెలవిచ్చిరి. నేనంపిన మాతృక యాంధ్రపత్త్రికా సంపాదకులకు సకాలమున నందలేదో మొదలంట జేరనేలేదో సంచికలో మాత్రమది చేర్పంప బడలేదు. వ్రాత ప్రతియైన వెనుక బంపుడని వ్రాసి, నేను సంపాదకులను వేడితిని. వారు తమకది యందినట్లు కూడ సూచింపలేదు. ధర్మసాధనీ ముద్రాపకులు బ్రహ్మశ్రీ కా॥ హనుమంతరావు ~~గారు~~ గారు ధర్మసాధనిలో బ్రచురించుటకై యీ వ్యాసమును (౧౯–౯–౨౦) న గోరిరి; కనుక బంపితిని. దీని రచనకు బ్రథమమునకును హేతుభూతులగు నుపర్యుక్త మహాజనులకు హృదయపూర్వక ప్రణామముల నర్పించుచున్నాడను.

### ౧ ఇన్‌ఫ్లూయంజా.

కొన్ని వారముల క్రితము భారత ప్రపంచమునం దంతటను వ్యాపించి, దుస్సహవేదనకు గారణమై, యసంఖ్య ప్రాణినష్టమునకు దావలమై, విజృంభించిన విషజ్వర మన్యదేశజముగ జరిత్రమునుకల బట్టి యూహింపవచ్చును. స్పెయిను దేశమునం దిది యంకురించుటచేత 'స్పెయిన్ జ్వర' మనియు, భారత సామ్రాజ్యమునకు దలకట్టు వంటిదగు బొంబయి నగరమున బ్రాదుర్భవించి మనకు హేతువై నందున 'బొంబాయి జ్వర' మనియు, కనులు తెఱవజాలని దారుణతాపమున వ్యాధిగ్రస్తుల నలయించుటం బట్టి 'తాపజ్వర' మనియు విషమునకంటె గడు తీవ్రస్వభావము గలదియై జీవులకు విషతుల్యముగ దోపించుటవలన 'విషజ్వర' మనియు బేర్కొనబడిన యీ భయంకర మారణవ్యాధి, యాంగ్లమున "ఇన్‌ఫ్లూయంజా" యను నామమున వ్యవహరింప బడుచున్నది.

### ౨ పూర్వచరిత్రము.

వదునొకండవ శతాబ్దమునకు బూర్వము దీనియునికిని గూర్చి లోకమంతగా నెఱింగియుండలేదు. కాని నేటి (౧౯౧౮) కి ముప్పది సంవత్సరముల క్రిందట నిది యెగరోపాఖండము నందంతటను వ్యక్తమై పోయినది. ౧౧౩౩ వ సంవత్సరమున నీసాంక్రామిక వ్యాధి యూరోపు నందలి కొన్నిభాగము (జర్మనీ – ఇంగ్లాండు – ఇటలీ) లలో మాత్రమే పొడచూపియుండెను; కాని ౧౮౮౯ వ సంవత్సరమునం దనేక భాగములలో నిది కాన్పించి వైద్యుల దృక్పథము దనవంకకు మరల్పినది. ఆసందర్భమున జర్మనీ రాష్ట్రమందలి మ్యూనిచిలోని వైద్యసంఘమువారు (౧౮౮౯ వ సంవత్సరము జూలై నెల ౯ వ తేదీ నాడొక) ప్రత్యేకసంఘము గావించి ముప్పదియేండ్ల యీడునకు లోబడిన స్త్రీ పురుషులయందే యీ వ్యాధి సులభముగ బ్రాకికొనుచున్నదనియు, దాని వేడిమి నడచుకొను శక్తి యున్నందున బెద్దవారికది యంత ప్రాణాపాయకరము కాజాలదనియు సంకల్పించి ౧౮౯౧ వ సంవత్సరమున నాసంకల్పమును స్థిరీకరించిరి.

### 3 పాశ్చాత్య దేశములయందు దీనివ్యాప్తి.

గత చైత్రమాసమునం దీ విషజ్వరము స్పెయిన్ దేశమును సంక్రమించి యచ్చటినుండి నలుగడల గడలొత్తినది. అంకుర ప్రాయముననే యీ దేశజను లేబది లక్షలీ వ్యాధికి గుఱియగుట తటస్థించినది. పాశ్చాత్య ప్రపంచము నందలి యనాగరక ప్రదేశములనే గాక నాగరక స్థానముల గూడ నిది దర్శింపక పోలేదు. ఆస్ట్రియా జర్మనీ రాష్ట్రములలోను బ్రబలతరవ్యాప్తి జెంది యందలి జనులను మహావేదన పాలు గావించినది. జర్మనీ రాష్ట్రమునం దీ జ్వరమన్ని భాగములలోను బొడచూపినది. అందలి రైల్వే సంరక్షక శాఖలో నలుబదియైదు వేల ప్రజ కీ వ్యాధి సోకియుండెను. అందువలన గొంతకాలమువఱకు బండ్లు పోవుటయు సందర్భించెను. ఆంగ్ల రాష్ట్రమున గూడ నీవ్యాధి యత్యంత దారుణముగా బలి చేసినది. ఆదేశమునం దిది పొడచూపిన కొన్ని వారములలోనే యందలి ప్రతిక ర్మాగారమును గొలువుకూటమును సగపాలువఱకు గొలుపడుచుండెను. ఏయత్యల్ప సంఖ్యజనులు మాత్రమో దీని బారినుండి తప్పించుకొనిరి. వేల్సు ప్రదేశమునందు మహాపట్టణములలో నొక్కటొ నొకవారమున డెబ్బది నాలుగువందల జనులు మృతినొందిన ట్లు వినియుంటిమి. నార్వే స్వీడన్ హాలెండ్ కెనడా మున్నగు ప్రస్థానములయందు గొప్పగొప్ప వైద్యశాలలలో సెజ్జలు లేనందున వ్యాధిగ్రస్తులు నిలిచిపోవలసివచ్చె ననియు వినియుంటిమి. క్రిస్టియానిలో చరమస్థితియందు సహితము పదివేలకు రెండువేలమంది చనిపోయిరి. వియన్నా నగరమున నొక వారమునందు బదునేనువేల జనులు గతించిరి. పడాను రంగమునందలి మిత్రమండలి సైన్యమున బెక్కండ్రకీ జ్వరము సోకిన స్పెయినునకంటె నదియందరెక్కువ కాదని యూహ మున్నది. ఈవిషయమున సైనిక సేనలోని వైద్యులెంతయు బ్రశంసార్హముగ గృషిసల్పిరని కూడ వినియుంటిమి. నావికా మూలమున నీవిషజ్వరము దక్షిణాఫ్రికాను సంక్రమించి మిక్కిలి తీవ్రముగ విజృంభించెను. అచ్చటి వైద్యశాలలలో జికిత్సితుల సంఖ్య వారమున కిరువది వేలుగనుండెను. దేశీయులేమి విదేశీయులేమి వేలకొలది మృతినొందిన సంగతి సుప్రసిద్ధము. (౧౯౧౮) అక్టోబరు మాసాంత్యదినమున కేపుటౌనునందు మాత్రమే మొదటిమున డెబ్బది యైదువందల జనులు మృతినొందిరి. ఆతరుణమున శ్రీబోథాసతి వంటి స్త్రీరత్నములు కూడ తమ పవిత్ర సమయమును వ్యాధిగ్రస్తుల యుత్తమ చికిత్సకై నమూల్యముగ వినియోగించిరి. ఆనెల రెండవవారముననే కింబర్లేను నగరమునందు నాలుగువేల మంది మరణించిరి. ఇట్టిది సంక్రమాభివృద్ధి గాంచి మఘమాసమున బొంబయి నగర ప్రదేశము చేసినది.

సత్యమేవ జయతే॥

ధర్మసాధని

శనివారము, ౨౯, జనవరి, ౧౯౨౧.

## స్వాత్మసంస్కరణము.

మన దేశము అతిదైన్యము ననుభవించుచున్నదని యేమాత్రపు బుద్ధిశాలికైనను తెలియకపోదు. జనసంఖ్యలో సుమారు అయిదవ వంతుగా నున్న నిమ్నజాతులు, రమారమి సగముపాలుగా నున్న నారీమణులు కేవలము మూఢులై అంధకారమున పడియుండుటచే, వారి మాఢ్యభారమున దేశోద్ధరణ మసాధ్యముగనున్నది కావున, నిమ్న జాత్యభివృద్ధికిని స్త్రీల యభ్యున్నతికిని పాటుపడుట ముఖ్యకర్తవ్యమని విద్యాధికులు సామాన్యముగ తలంచుచు చేతనయినంతవరకు తన్నిమిత్తము కృషిసలుపుచున్నారు. ఈపరోపకారమునకయి జరగు ప్రయత్నము స్వల్పముగను, ఫలము అంతకంటె స్వల్పముగను ఉన్నది. కాని ఎప్పటికైన ఇట్టి పరోపకారోద్యమము మూలముననే దేశాభ్యుదయము కాగలదని వారి విశ్వాసము. ఏమియు చేయకుండుటకంటె నేదో కొంత పరహితముకోరి చేయుట మంచిదే యయినను, మనము గావించునది మాత్రము దాని నెవరినుద్దేశించితిమో వారికి అంగీకారముగను, సంతోషకరముగను ఉండుటలేదు. కొందరు బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు పంచముల యభివృద్ధికై పాటుపడుచున్నారు. కాని వారియెడ పంచములకెట్టిభావము కలదో యీసంచికయందు వేరొకచో ప్రకటింపబడిన లేఖల వలన తెలియగలదు. స్త్రీలకును అటువంటి యభిప్రాయమె పురుషులయెడ గలదనుటకు సందేహము లేదు. ఉత్తములమని, అధికారులమని తలపోయుచు కనికరముతో ఏమో కొంచెము సాయము పరులకు మనము చేయునప్పుడు వారు దానిని తృణీకరించుట సహజము. ఆ తృణీకారమును కృతఘ్నత యని చెప్పుట మన గర్వమునె తెలుపును. వారి నిరాకరణమునందు మనము గ్రహింపవలసిన యుత్కృష్ట విషయము గలదు. కొంత విద్య నేర్చితిమన్న కారణమున, కొంత ధనము కలదను కారణమున, మన మధికులమని మిగిలినవారు అధములని భావించుట మహాభ్రమ. మన యాత్మలు విశుద్ధములై వికసించిన, స్వపరభేదములకు అవకాశము లేదు; మనము సాహాయ్యముచేయుట, ఇతరులు దానిని పొందుట యనునది యుండదు; పరోపకార మనునదె లేక అంతయు స్వాభివృద్ధిగనె కన్పట్టును. ఆత్మశుద్ధి, ఆత్మవికాసము మనకు లభించెనేని, మన ప్రయత్నము లేకయె పరులు పరిశుద్ధులుగను శ్రేష్ఠులుగను పరివర్తనము నొందుదురు. ఇది గొప్ప సత్యము. ఉన్నతజాతుల వారమని భ్రమించువారు ఈవిషయము గమనించి స్వాత్మసంస్కరణమునకు గడంగుదురు గాక!

బ్రాహ్మణులారా! బ్రాహ్మణేతరులారా! ఏమో గొప్పవారి వలె పంచములకొరకు మీరు పాటుపడుచున్నారు. మీ గొప్పతనము ఎందు గలదు? స్వార్థపూరితులై గర్వభూయిష్ఠులై తర తరాంతరముల నుండి దేశములోని అయిదవ వంతు ప్రజను అణచియుంచుట యందేగదా? ఈగొప్పతనము తోనా మీరు పంచములకొరకు పాటుపడెదరు! చాలును. మీ తోడ్పాటు అక్కరలేదని పంచములే చెప్పుచున్నారు. వినుడు. మీ పరోపకార ప్రయత్నమును విరమింపుడు. ఆత్మ విచారము చేసికొనుడు. మీరు మంచివారై అణగద్రొక్కుటను మానిన, పంచములు వారంతట వారె పైకి వత్తురు. బాగుపడవలసినది మీరెయని నమ్ముడు. మీ హృదయమాలిన్యము తీసివేసికొనుడు. ఆత్మాభివృద్ధికై పూనుడు. పురుషులారా! మీ యౌదార్యమును కట్టిపెట్టుడు. మీ యాత్మలను మీరు పరిశోధించుకొనుడు. అందు ఎంత నిరంకుశత్వము ప్రబలియున్నదో చూచుకొనుడు. స్త్రీలను ఎట్టి ఘోర బానిసత్వమున నుంచితిరో తెలిసికొనుడు. మీ దౌర్జన్యమును మీరు వీడి చక్కగ నడచుకొనుడు. స్త్రీలు తమంతట తామె వృద్ధిజెందెదరు.

దేశమాత పవిత్రహృదయు లేరి, నిష్కళంకవర్తను లేరి, తన కొరకై ధనము, విద్య, ప్రాణము సమస్తము అర్పించగల పుత్రు లేరి యని పరితపించుచున్నది. అచిరకాలములో అట్టి మహనీయుల సంఖ్య వృద్ధియై దేశమునకు శుభము చేకూరును గాక!

# గోదావరి మండల ప్రథమ పంచమ మహాజన సభ.

—o:o:o—

## I

రాజమహేంద్రి వాస్తవ్యులు యం. పి. స్వామి, డి. ఆర్. వీరన్న, టి. యమ్. లక్ష్మయ్య గార్లు ఇట్లు వ్రాయుచున్నారు:—

౧. ఈ గోదావరి మండల ప్రథమ పంచమ మహాజనసభకు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా మాలో విద్యాధికులను, కులాభిమానులును, రాజమహేంద్రవర నివాసులునగు మ. రా. రా. శ్రీ కుసుమ వెంకట్రామయ్యగారిని కోరి వారంగీకారమును గైకొనిరి. కాని ఆహ్వానసంఘ సభ్యుల పేర్లు మొదలగునవి తెలుపుటకై కుసుమ తాతయ్య, గొల్ల చంద్రయ్య గార్లనేగాక, పంచములకు భూములు నిచ్చుచుండి నటువంటిన్ని, ప్రస్తుత మీసభకు కార్యభారమువహించి నటువంటిన్ని స్పెషల్ డిప్యూటీకలక్టరు. మ. రా. రా. శ్రీ టి. వి. గోపాలరావు నాయుడుగారికి కూడ వ్రాయగా ఏకారణముల చేతనోగాని జవాబియ్యక, మరొక సభను గావించి అశాస్త్రీయముగా నొక సంఘాధ్యక్షుని నెన్నుకొనిరని తెలియవచ్చినది.

౨. ఈ మధ్య పంపిన ఆహ్వాన పత్రికలో కార్యదర్శులను పేరుతో ఆరుగురు గలరు. వారిలో మొదటివారు యస్. నీలకంఠముగారు. వీరు పంచములా? బ్రాహ్మసమాజికులా? రెండవవారు దేవ ఆనందముగారు. వీరు క్రైస్తవులు. పంచములెప్పుడైరి? మూడవవారు కె. సామువేలుగారు. వీరును క్రైస్తవులే. పంచమసంఘములో నెప్పుడు చేరిరి? నాల్గవవారు బద్దే అచ్చెయ్యగారు. వీరు దేశీయక్రైస్తవులు. పంచమకులము నెప్పుడు స్వీకరించిరి. ఏర్పరచిన ఆరుగురులోను నలుగురు మతాంతరులా! సభ పంచములకు. వీరు చర్చించు విషయములు తమ నీతి, మత, విద్య, సాంఘిక విషయములట. ఇప్పటికేవిరి భోధలవలన మన పంచమ సోదరులు జాను, బెంజమేన్, రిబెక్క మొదలగు నామములకు ఆశించి, సంఘమును వదలుచున్నారు. ఇప్పుడు వీరు కార్యదర్శులై కార్యక్రమము నడుపుచు, తమ యనుభవ బలముచే ఇకయెన్ని మారుపేర్లకు దారి జూపదలచిరో సభాంతరమున గాని తెలియ రాదు.

౩. ఆరుగురు కార్యదర్శులలో నలుగురు వీరై యున్నప్పుడు, ఆహ్వాన సంఘమం దెందరుందురో యని యనుమానము పడుచున్నాము. గుట్టు బయలుపడునేమోయని శంకించి కాబోలు, మొదట శ్రీ వెంకటరామయ్యగారు పేర్ల జాబితాను గోరి నప్పుడు జవాబు యివ్వకుండిరి.

౪. ఇక నీసభకు దివాన్‌బహాదూర్ శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు అధ్యక్షులు. వీరా, బ్రాహ్మసమాజికులు. ఈపంచమ మహాజనసభ. అధ్యక్షులు పంచమేతరులు. ఇది బహు వింత.

౫. మన సోదరులు మాదిగలు మొదలగువారికి ఆహ్వానములు పంపలేదని తెలియవచ్చినది. పంచమేతరుల కెందరికో, పంపుచు, మన సోదరులైన వీరికి ఆహ్వానములు పంపించక పోవుట గొప్ప వింత. వినగా గొప్ప చింత.

సోదరులారా! ఈవింతలన్నియు, వంతలకు మూలము. సభ జరుగకమునుపే "సంకరసభ! సంకరసభ" యను వారి మాటలకు అనుకూలముగా చేయక, పంచమ సంఘమును కీర్తివంతముగా చేయుదురు గాక!

---

## II

రాజమహేంద్రి వాస్తవ్యులు కుసుమ ధర్మన్న, దిడ్ల పుల్లయ్య, జి. మాధవరావు గార్లు వ్రాసిన లేఖలోని భాగము:—

ప్రస్తుతము గోపాలరావు నాయుడుగారు అమలాపురము, రాజోలు తాలూకాలలో పని చేయుచున్నారు. బీదలగు పంచములకు, వీరు గవర్నమెంటు ఆజ్ఞప్రకారము, భూములు, యింటి స్థలములు మొదలగునవి యిచ్చుచుండుటచే, వీరేమో, వీరి పితార్జితము యిచ్చుచున్నట్లు మనవారిలో చాలమంది పిచ్చావిహాను లూహించుచున్నారు. కాని మాకు నిజముగా నెంతవరకు బ్రాహ్మణేతరులు యీమాత్రము తర్ఫీదునిచ్చుచున్నది విశదమగును. ఈ మధ్య నేగదా! బ్రాహ్మణేతరుల సలహామీద శ్రీ గవర్నరుగారు, యితర వర్ణస్థులను, యితర, మతస్థులను: మన ప్రతినిధులుగా శాసన నిర్మాణసభయందు నియమించియుండిరి. మనలో తగినవారు లేరా? ఇదియేనా వారికి మనయందుగల ప్రేమ? బ్రాహ్మణేతరులు ౩౦, ౩౧ తేదులందు అమలాపురములోనే యొక మహాజనసభ చేయుచున్నారు. దానితోపాటు మన జిల్లా సభను ఫిబ్రవరి ౧, ౨ తేదులందు అక్కడనే నిశ్చయించిరి. ఈసభయందు గూడ పంచమేతరులు నడుము గట్టుకొని తంతు నడపింప బూనుకొన్నారు. వీరి నాయకత్వము మేము కోరలేము.

---

# లేఖలు.

—o—

## గోదావరిమండల ప్రథమ పంచమమహాసభ.

పంచమసోదరులారా!

అమలాపురమున ఫిబ్రవరి 1-2 తారీఖులందు పగలు 10 గంటలనుంచి ప్రత్యేకముగా నిర్మింపబడిన పందిరియందు మా సంఘముయొక్క నీతి మత విద్యా సాంఘికవిషయముల గూర్చియు మాదైన్యవిముక్తికి మార్గముల గూర్చియు యోచించుటకు మండలమహాజనసభ జరుపబడును. పిఠాపురవాస్తవ్యులగు మ॥ రా॥ శ్రీ దివాన్ బహద్దరు రఘుపతి వేంకటరత్నమునాయుడు యం. యే. యమ్. యల్. సి. గారు అధ్యక్షతవహించ దయతో నంగీకరించినారు గాన తమరు తప్పక సభకు దయచేయగోరుచున్నాము.

ఇట్లు విన్నవించుకొనేయుఉ.

గొల్ల చంద్రయ్య.

అహ్వాన సంఘాధ్యక్షుడు.

యస్. నీలకంఠము. దేవ ఆనందము.

కె. సామయేలు. బద్దే అచ్చెయ్య.

కనుము తాతయ్య. సి. హెచ్. వెంకన్న.

కార్యదర్శులు.

---

## యోగి రామకృష్ణా రెడ్డిగారు.

చిత్తూరు జిల్లా చిత్తూరు తాలూకా యందలి చిర్వాడ గ్రామమునకు వాయవ్యముగా నున్న తాలూకా, నడింపల్లి గ్రామవాసియును, సకల విద్యాపారంగతులును, వేదాంత, మాంత్రిక విషయము లందపరిమిత పరిచయములును గల శ్రీ యోగులు యోగి, లింగాల రామకృష్ణా రెడ్డిగారు, విజయముచేసియుండిరి.

చిర్వాడ గ్రామమందలి, గ్రంథాలయభవనమున, యీ నెల ౫-౬ వ తారీఖులయందు, రాత్రిలలో ౮ న్నర గంట మొదలు ౧౧ గంటలవరకు, రెండుపన్యాసము లిచ్చియుండిరి. గ్రామప్రజ లత్యుత్సాహముతో గుంపులు, గుంపులుగ సభకు వచ్చియుండిరి.

శ్రీ రెడ్డిగారు అసాధారణ ప్రతిభావంతులగుటచే వీరియుపన్యాసములు జనరంజకములుగను, భావగర్భితములుగను యుండెను. వీరిచ్చిన రెండుపన్యాసములు, ఆత్మానాత్మల గురించియు, అహింసను గురించియు, పరోపకారతను గురించియు, దేహారోగ్యమునకు గావలసిన విషయములను గురించియు, గురుస్వరూపములను గురించియు, దైవోపాస్తి విషయములను గురించియు, ఇహ పర మోక్షములకు యుపయుక్తమైన మార్గములను గురించియు, శరీరత్రయమును గూర్చియు, ప్రపంచ స్థితిగతులను గురించియు, భూతములను గురించియు, మంత్రములను గురించియు, మంత్రవాదులనుగూర్చియు, యంత్రములను గూర్చియు, అస్త్రములను గురించియు, సన్మార్గప్రవర్తనమును గురించియు, యుక్తియుక్తముగ నిచ్చియుండిరి.

వీరి యమూల్యములగు ఉపన్యాస మాధుర్యమును, ప్రతిగ్రామప్రజలును గ్రోలు టత్యంతావశ్యకమైయున్నది. దేశహితైకభావము, వీరియందపరిమితముగ నిండియున్నది. యిమ్మహనీయుని యుద్దేశములు, బహుజనాళి కత్యంతావశ్యకములైయున్నవి. యిమ్మహనీయుని విషయములంగూర్చి కొన్నింటిని వివరించెదను.

(౧) వీరు అందందు గొప్ప సమావేశములయందు, ఇచ్చిన యుపన్యాసముల గూర్చి వీరు చేసిన ఘనకార్యములను గూర్చియు, వీరిం గొనియాడుచు ప్రజాళి ప్రచురించిన గ్రంథములే సాక్ష్యమిచ్చుచున్నవి. (౨) మహామంత్రనిధి యనుటకును, వీరుదక్క మరియితరులుండరని యేర్పడుచున్నది. (౩) చతుర్వేదములు అన్ని జాతులవారికి వుండవలసినదనిన్ని అందరు సమానార్హులని స్థాపింప యత్నించినవారలలో నొక్కరు. (౪) దేశహితమునకు మిక్కిలి పాటుపడువారు. (౫) జనులకు సత్యమునకంటె యసత్యము, సన్మార్గమునకంటె, దుర్మార్గము, యెక్కువగా నుండుటం బట్టి దానిని తొలగించు వుపాయమును వెదకి వీరు బోధించుచుందురు. (౬) శృతి, స్మృతి, హిందూసంఘమున కందరికి, చాతుర్వేదములు యీ మొదలైనవి యీశ్వరదత్తములైనవి, అందరు అర్హులనెడి సంగతులను ఉపన్యాసరీత్యా బోధించుచుందురు. (౭) జనులయొక్క దృష్టితలంపు సత్యమువైపునను దైవోపాస్తి వైపునను, గురుశుశ్రూషవైపునను, బుద్ధిని మరలునట్లు చేయుటయు, వీరిపనియైయున్నది. (౮) అజ్ఞానమనెడి గాఢ నిద్రయందుండెడివారిని నిద్ర మేలుకొలుప, వీరుయత్నించుచుందురు, (౯) వీరు తమశక్తియంతయు మనదేశప్రజాసామాన్యమునకై వినియోగింప నిశ్చయించికొనియున్నారు.

ఇమ్మహనీయుడు యిత్యాది విషయములం గూర్చి ప్రజలకు నచ్చజెప్పి జ్ఞానలతలభివృద్ధి జేయ దలపెట్టియున్నారు. మన ఆంధ్రదేశమున వీరింగూర్చి బ్రశంసించుచు పలువురు సోదరులు గ్రంథపూర్వకముగను సన్మాన పూర్వకముగను యిమ్మహనీయుని గొనియాడియున్నారు. గాన ప్రతిగ్రామప్రజలును, వీరిని వారివారి గ్రామముల కాహ్వానించి, ఉపన్యాసములను విని భక్త్యాభిరంజనులయి హిందూమతము నుద్ధరించువరని నమ్మెదను. ఇమ్మహనీయునకు శ్రీ భగవానుడన్నివిధముల ఆశీస్సు నొసంగి మనయభివృద్ధికి పాటుపడ నుత్సాహము గలిగించుగాక.

బూసూరు రామానుజులు రెడ్డి.

---

## ఉచితము.

### తేలుపాము మున్నగు పాముకాటులకు సంజీవివంటి మూలిక.

పైమూలికను పరోపకారార్థముగా పంచిపెట్టి పాముకాటులవల్ల గలుగు మహాపదలను దొలగింపదలంచుకొన్నాను. కావలయువారు యీక్రిందివిలాసమునకు అరణా లేబిలుపంపి సదరుమూలికను గప్పించుకొని పాములవల్ల గలుగు ప్రాణభయమును దొలగించుకొందురని కోరుచున్నాను. పైమూలికను అనేకులకు యిచ్చి బాధను తొలగించినాను. పైమూలిక మహాత్మ్య వర్ణింప నశక్యము.

విలాసము;

పబ్బతి వెంకటాద్రియ్య, ఫులికల్లు.

పెద్దతిప్పసముద్రం పోస్టు.

చిత్తూరు డిస్ట్రిక్టు.

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work*
*in*
**English & Telugu**
*Promptly and Neatly*
*executed.*



**CHEAPEST HOUSE**
**For School Books and Stationery etc.,**

# READY FOR SALE.

**S. S. L. C. Public Examination 1921.**

(1) Selections in English Prose & Poetry FOR DETAILED STUDY Complete Book Price Rs. 0-10-0.

(2) S, S. L. C. Telugu Text Book For A. and C. Group. For Detailed Study Price Rs. 1-0-0.

—::—

**S. S. L. C. Public Examination 1922.**

English Non-detailed Text Books. Anounced in advance to be used for V Form, in the Year 1920—21.

(1) Parables from Nature by Margaret Gatty. 0-12-0.

(2) Settlers in Canada by Captain Marryat. 0-11-0.

**T. P. VENKAYYA,**
**Book-Seller etc.,**
*COCANADA.*



# కేసరి—పత్నత్రియము.

## లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్ట కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటక, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 0. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేధ ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.



# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.


20. సంజీవిమాత్రలు :— ఈ మాత్రలవల్ల తలనొప్పి, తలబరువు, పడిశము, దగ్గు, జ్వరం, మైకం, వాంతి, విషజ్వరం, మాందము, ఈడ్పు, కడుపునొప్పి ఇంకను అనేక విధములైన వ్యాధులు తొలగిపోవును. చేతిబిడ్డలకున్ను వుపయోగపరచవచ్చును. వెల సీసా 1 టి అణాలు 10, ఒకటి మొదలు 6 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

21. గోరోజనమాత్రలు :— ఈ మాత్రలు దగ్గు, పడిశం, జ్వరం, కడుపుఉబ్బసం, బలహీనము, మంటలు, మైకము, జన్నిదోషము, మూలుగు, మాందము, కూతగణము, కరపాణి, బాలమాందము మొదలగు యింకా అనేక విధములయిన వ్యాధులను పోగొట్టును సీసా 1 కి అణాలు 10. 1 మొదలు 6 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

22. కరపాణులకును మూగజిలకున్ను మందు :— ఈ మందు దయిరెక్షనులో చెప్పిన ప్రకారం పైకిమాత్రము ప్రయోగము చేసినయెడల అతిశీఘ్రములో యెటువంటి తీటలున్ను, మూగతీటలున్ను, గజ్జి, కరపాణి మొదలయిన వ్యాధులను పోగొట్టును. వెల సీసా 1 కి అణాలు 8. వి. పి. శెలవు రెండు సీసాలవరకు అణాలు 7 ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒకవారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు, మెల్లగా పనిచేయును, అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2-0-0. 1 మొదలు 3 సీసాల వరకు వి. పి. చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

వెల స్వల్పము! సీసా ౧-కి 0=8=0 అణాలు మాత్రమే!! గుణమధికము!!!

పంచభాషను చూచికొనిన మోసము కలుగదు.

## అమృతాంజనము.

అన్ని నొప్పులకు పరమౌషధము.

తలనొప్పుల మాన్పును, వాయువుపోట్లు బాపును, పార్శ్వపునొప్పుల బారద్రోలును, పోట్లను పోగొట్టును. ఇవి యని యననేల సకలవిధమైన నొప్పులకు సంజీవినివంటిది. వనమూలికలచే హిందూదేశమందు తయారు చేయబడు మంచి మందు. దీనిని పరదేశములలోని అనేకులు వాడుచున్నారు. గొప్పగొప్ప వారిచే వేలకువేలు యోగ్యతాపత్రికలు పొందియున్నది. అన్ని దుకాణములలోను చిక్కగలదు. ఒకసారి పరీక్షించి చూడుడు.

## తామరతైలము.

తామర, తీట, ఏనుగగజ్జి, దురద, ఉంగరములవంటి చుట్లు, రసికారుట, వెంట్రుక లూడిపోవుట మొదలగు చర్మరోగములను నాశనము చేయగలదు. రాజారాణి బొమ్మను చూచికొనుట మంచిది. వెల ౦-౬-౦ లు మాత్రమే.

## మోహినీతైలము.

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది. ౫ తులములు నూనెగల సీసా ౧కి రూ ౦-౧౨-౦.

## దంతచూర్ణము.

పంటినొప్పులకు దివ్యౌషధము; సువాసన గలిగియుండును. సర్వసామాన్యముగ వాడుటకు తగియున్నది. డబ్బి ౧కి వెల ౦-౨-౦; ౭కి రూ ౧-౨-౦ లు.

అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రేరురోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదరాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలుకిరిగా మందులు విక్రయింపబడును. ప్లేగు, కలరా, ఇన్ ఫ్లుయేంజా మున్నగు వ్యాధులకును, తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

౧౯. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)
తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు. } జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానే చెల్లింపవలెను.


**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


V. P. *Rs.* *As.*

**To M. R. Ry.**

61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,